# యోగాను దినచర్యగా పాటించాలి

- ఎస్ఆర్ఎం పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి
- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

కోదాడటౌన్, జూన్ 20: యోగాతో పరిపూర్ణ ఆరోగ్యమని, విద్యార్థులు యోగాను దినచర్యగా పాటించాలని ఎస్ఆర్ఎం పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి అన్నారు. జూన 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గుడిబండ రోడ్డులో ఉన్న ఎస్ఆర్ఎం సంకల్ప పాఠశాలలో శుక్రవారం యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో వివిధ రకాల యోగాసనాలు వేయించారు.



ఎస్ఆర్ఎం సంకల్ప పాఠశాలలో యోగాసనం చేస్తున్న విద్యార్థులు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా సాధన

నాగారం, జూన్ 20: ఈ నెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగాడే సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా సాధన నిర్వహించారు. డాక్టర్ బొమ్మగాని హర్షవర్ధన్ మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెచ్ఈ విమల, పీహెచ్ఎం అరుణకుమారి, సూపర్‌వైజర్ రామచంద్ర, నర్సింగ్ ఆఫీసర్ సుజాత, పల్లె దవాఖాన డాక్టర్లు ఉదయ ప్రణవి, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ నజియా, సరస్వతి, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

గరిడేపల్లి, జూన్ 20: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేరెడుచర్ల శిశుమందిర్‌లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 6.30గంటలకు నేరెడుచర్ల పార్టీ కార్యాలయానికి రావాలని పిలుపునిచ్చారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

సూర్యాపేటటౌన్, జూన్ 20: యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని భానుపురి ఉన్నత యోగా మండలి నిర్వాహకులు దేవరశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాధకులతో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో యోగా సాధకులు ఉన్నారు.


యోగాసనాలు వేస్తున్న సాధకులు

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన


గుంతలు పడిన రోడ్డును పరిశీలిస్తున్న ప్రజా కళాకారుడు నర్సయ్య

గరిడేపల్లి, జూన్ 20: మండల కేంద్రం నుంచి అలింగాపురం వరకు నిర్మించిన ఆర్అండ్‌బీ రోడ్డులో నాణ్యత లోపాలపై ప్రముఖ ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్, అధికారులు కుమ్మక్కై నాసిరకం పనులు చేపట్టారని ఆరోపించారు. నాణ్యత లేని పనుల కారణంగా రోడ్డు నిర్మాణానికి గుంతలు, పగుళ్లు రావడం మొదలైనట్లు తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బ్రహ్మాచారి, రాములు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి


మొక్కలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, జూన్ 20: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంఈవో సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్లాంట్స్ గివింగ్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో తల్లిదండ్రులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులకు కృతజ్ఞతగా విద్యార్థులు మొక్కలు బహుమతిగా ఇవ్వడం మంచి కార్యక్రమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు

మునగాల, జూన్ 20: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రామకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో అతిసార వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ముందస్తు చర్యలుగా వాటర్ ట్యాంకులు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కలుషిత నీటిని తాగవద్దన్నారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈవో వెంకటేశ్వర్లు, డాక్టర్లు రవీందర్, శ్రీశైలం, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనకు కృషి

గరిడేపల్లి, జూన్ 20: క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి నరేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాది నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాలుంటే వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచన మేరకు మందులను వాడాలన్నారు. క్షయ వ్యాధి బాధితులకు 6నెలల పాటు మందులు, పోషకాహార కిట్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ అంజయ్యగౌడ్, ఉపేందర్, ఏఎన్ఎం కవిత, అంజలి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నివాళులు

కోదాడ రూరల్, జూన్ 20: మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుక్కడపు ఖాజ తల్లి కోటమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు శుక్రవారం మృతురాలి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్, మాజీ సర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్‌నాయుడు, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఉద్దండు, రవి, శ్రీను, కోటిరెడ్డి, రఫీ, కిరణ్‌చౌదరి పాల్గొన్నారు.

## ప్రతి నెలా 5కిలోల నాణ్యమైన సన్న బియ్యం

నేరేడుచర్ల, జూన్ 20: ప్రధాని మోదీ పాలనలోనే దేశాభివృద్ధి జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి, నియోజకవర్గ సంకల్ప సభ ఇన్‌చార్జ్ సాధినేని శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సంకల్ప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ పథకం ద్వారా పేదలకు ప్రతి నెలా 5కిలోల నాణ్యమైన సన్న బియ్యం అందుతుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రాజేష్, నాగిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, అంజయ్య, శంకర్ రెడ్డి, నాగయ్య, అశోక్, నారాయణ రెడ్డి, నాగమణి,వెంకటేశ్వర్లు, శోభారెడ్డి, నరేందర్ రెడ్డి, మధు, కిషోర్, నాగేశ్వరరావు, రాంరెడ్డి, జగతయ్యా, హిందుజ, సత్యం ఉన్నారు.

## ఎంఆర్‌పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

గరిడేపల్లి, జూన్ 20: మండలంలోని తాళ్లమల్కాపురం ఎంఆర్‌పీఎస్ గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోట దుర్గ, ఉపాధ్యక్షులుగా మకరకంటి ఆదినారాయణ, కోట మట్టపల్లి, ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి రాంబాబు, సహాయ కార్యదర్శిగా కత్తి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా కుర్రి మహేష్, అధికార ప్రతినిధిగా కోట రవి, గౌరవ అధ్యక్షులుగా కోట నాగయ్య, కోట వెంకటేశ్వర్లు, గౌరవ కార్యదర్శిగా పోలేపల్లి వెంకన్న, కమిటీ సభ్యులు కడప వీరస్వామి, మచ్చ యశ్వంత్, నరేష్ ఎన్నికయ్యారు.

## ‘భూ భారతి’ రెవెన్యూ సదస్సులు పొడిగించాలి

నేరేడుచర్ల, జూన్ 20: భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులు మరో మూడు రోజులు పొడగించి దరఖాస్తులు స్వీకరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సురిగి సైదులుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంద సైదమ్మ, బొలెద్దు శైలజ, మహ్మద్ ఖాసీం, శంకర్, నాగయ్య, రమేష్, సైదమ్మ, లలిత, బుజ్జమ్మ, జానకిరాములు, సైదా తదితరులు ఉన్నారు.

## మహిళా సమాఖ్య జిల్లా సెక్రటరీగా జమున


గుండగాని జమున

తుంగతుర్తి, జూన్ 20: చివ్వెంల మండల కేంద్రంలోని బానుపురి మహిళా సమైక్య ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమాఖ్య నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా నూతన మహిళా సమైఖ్య అధ్యక్షురాలిగా సరిత, ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన గుండగాని జమున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు

సూర్యాపేటటౌన్, జూన్ 20: ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు తక్షణమే చట్టాన్ని తీసుకొచ్చి పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రారావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి భరత్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల మాయలో పడొద్దు

ఆత్మకూర్.ఎస్, జూన్ 20: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని సామాజిక సేవా జేపీసీ అధ్యక్షుడు భూపతి రాములు అన్నారు. మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జేపీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మన ఊరు–మన బడిని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, కరుణాకర్, కుపాకర్, జనార్దన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్యకల్యాణం

మఠంపల్లి, జూన్ 20: మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో నృసింహుడికి నిత్యకల్యాణం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## 42శాతం తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్, జూన్ 20: బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు బ్రహ్మం, యాదగిరి పాల్గొన్నారు.

## బూరుగడ్డ ఆలయంలో గోపూజ

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 20: మండల పరిధిలోని బూరుగడ్డలో ఉన్న లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం గోపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ఈవో ఎంపీ లక్ష్మణ్‌రావు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డి-అడిక్షన్ సెంటర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేటటౌన్, జూన్ 20: జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం తగ్గింపు కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక పథకం కింద డిస్ట్రిక్ట్ డి–అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమాధికారి నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన సంస్థలు ఈ–అనుదాన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లోనే ప్రతిపాదనలు స్వీకరిస్తారని, ఈ నెల 30 వరకు సమర్పించాలన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL-MALKAJIGIRI DIST. AT LB.NAGAR.**
**O.S.No. 647 of 2023**
**Between:**
M/s: Honeyy Constructions, Rep. by its Managing Partner M.Obul Reddy. ...Plaintiff
**And**
Podila Prasad Rao ...Defendant
To
Podila Prasad Rao, S/o. Vasudeva Rao, Aged 57 years, Occ: Business, R/o. H.No. 1-5-10, Poola Centre, Ward No. 4, Suryapet, Nalgonda Dist-508 213. ...Sole Defendant
Take summons that the Plaintiff filed money recovery suit against the sole defendant in OS No. 647/2023, the plaintiff filed petition under Order-5 Rule-20 of CPC, to bring the Sole Defendant in the suit and the said petition is stands posted to 02.07.2025 for your appearance and WS, counter if any. Hence, you are hereby directed to appear before the above court either in person or through an Advocate, failing which the matter will be decided, basing on the documents available on record.
(BY ORDER OF THE COURT)
**Sd/- VENKAT GOUNDLA, Advocate of High Court**
Office at: Law Chamber, 4th Floor, Tricolor Building, Beside GVK1, Road No. 1, Banjara Hills, Hyderabad-34, **Ph: 9951066998.**
COUNSEL FOR THE PETITIONER / PLAINTIFF

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**FOR SALE**
★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ||గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

**PLOT FOR SALE**
★ సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

**ట్రాక్టర్ ఇంజన్ RC పోయినది**
సపావత్ కిషన్, S/o. మంగ్య, R/o. సపావత్‌తండ (గ్రా) H/o. తానేదార్‌పల్లి, గుర్రంపోడు (మం), నల్లగొండ జిల్లా, నా యొక్క మహేంద్ర ట్రాక్టర్ 575 బిపి ఇంజన్ ఒరిజినల్ RC (Engine No.2KF3MAA3298, Chassis No. MBNAALEGK 2F00859, RE No.TS05UD5677) సపావత్ తండ నుండి గుర్రంపోడుకు ట్రాక్టర్‌పై వెల్తుండగా పోయినది దొరికినవారు సంప్ర||6300552945.
NLG

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

# ఎంపికైన ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



హౌజింగ్ అధికారులతో వెబెక్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేటటౌన్, జూన్ 20: పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఇండ్లకు సంబంధించి గ్రౌండింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో హౌజింగ్ అధికారులతో వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పునాది నిర్మాణం, గోడల నిర్మాణం, స్లాబ్‌లను నాలుగు దశల్లో ఎప్పటికప్పుడు ప్రతి వారం హౌజింగ్ ఏఈలు పరిశీలించాలన్నారు. ఈ మేరకు ఫోటో కాప్చర్ చేసి రిపోర్టు హౌజింగ్ పీడీకి పంపిస్తే ప్రతి శనివారం రాష్ట్ర స్థాయి అధికారులకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించి చెల్లింపుల కోసం పంపనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్‌లో నగదు చెల్లింపులు చేయనున్నారు. గ్రామాల్లో లబ్ధిదారుల పేర్లు, బ్యాంకు అకౌంట్ నెంబర్‌లో చోటుచేసుకున్న తప్పులను సరి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హౌజింగ్ పీడీ ధర్మారెడ్డి, హౌజింగ్ డిప్యూటీ డీఈ జబ్బార్, హౌజింగ్ ఏఈలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న పోలీసు కళా బృందం సభ్యులు

ఆత్మకూర్.ఎస్, జూన్ 20: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ జానకిరాములు మాట్లాడుతూ.. షీటీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీసు కళాబృందంతో కలిసి పటిష్టంగా పని చేస్తున్నామన్నారు. విద్యార్థులు సైబర్ మోసాలకు బలికావొద్దన్నారు. బ్యాంకు, ఏటీఎం ఓటీపీ, పిన్ వంటి వ్యక్తిగత వివరాలను ఇతరులకు చెప్పవద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే మహిళలను వేధింపులకు గురి చేస్తే షీటీం నెంబర్. 8712686056కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ రమేష్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సిబ్బంది లింగానాయక్, నాగేష్, కళా బృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, నాగార్జున, చారి, కృష్ణ, గురులింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వరరావు

సూర్యాపేటటౌన్, జూన్ 20: నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చినట్లు విమర్శలు చేశారు. దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసేందుకు కార్మిక, కర్షక, ప్రభుత్వ రంగ సంస్థల అసోసియేషన్లు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, నాయకులు కొటగిరి వెంకట్‌నారాయణ, ఏకలక్ష్మి, కృష్ణ, సాయికుమార్, భాస్కరమ్మ, గీత, అమ్మయ్య, స్వరాజ్యం, రామ్మూర్తి, నాగేశ్వర్‌రావు, రాంబాబు, రామ్మూర్తి, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ‘ఆపరేషన్ కగార్’ను ఆపాలి



‘ఆపరేషన్ కగార్’ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

చిలుకూరు, జూన్ 20: ‘ఆపరేషన్ కగార్’ను ఆపాలని ఈ నెల 23వ తేదీన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ భవన్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సంబంధిత కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే కేంద్ర ప్రభుత్వం ‘ఆపరేషన్ కగార్’ను నిర్వహిస్తుందన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా ‘ఆపరేషన్ కగార్’ పేరుతో అమాయక ఆదివాసులను, మావోయిస్టులను హతమారుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనంతుల రాము, నాయకులు మహేష్, చినవెంకటి, షేక్ నాగుల్, రంజిత్, అశోక్, వినోద్ పాల్గొన్నారు.

## వందరోజుల ప్రణాళికపై అవగాహన ర్యాలీ


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

నేరేడుచర్ల, జూన్ 20: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మున్సిపాలిటీల్లో చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ అధికారులు 19వ రోజు శుక్రవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 12, 13 వార్డుల్లో తడి, పొడి చెత్త, ఎరువుల తయారీ, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయా వార్డుల్లో మురుగు కాల్వలను శుభ్రం చేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించారు.

## నేడు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

కోదాడ, జూన్ 20: మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ప్రజలకు అంకితం చేసి ఆరేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే నహీం పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, అనుబంధ సంఘాల శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఆపరేషన్ సక్సెస్

కోదాడ రూరల్, జూన్ 20: మునగాల మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన రైతు బొమ్మ హనుమంతరావుకు చెందిన బర్రె మేత మేయకుండా కడుపు ఉబ్బరంగా ఉండటంతో శుక్రవారం స్థానిక ఏరియా పశువైద్యశాలకు తరలించారు. ఈ మేరకు బర్రెను పరిశీలించిన అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య కడుపులో కదలికలు లేవని వెల్లడించారు. అలాగే ఆపరేషన్ చేసి గర్భంలో మృతి చెందిన దూడను తొలగించారు. ప్రస్తుతం బర్రె ఆరోగ్యంగా ఉండటంతో రైతు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్‌లో పశువైద్యులు సురేందర్, రాజు, చంద్రకళ, అఖిల్ పాల్గొన్నారు.

## స్వీపర్ కుటుంబానికి చేయూత

గరిడేపల్లి, జూన్ 20: మండలంలోని సర్వారం గ్రామ పంచాయతీ స్వీపర్ భీమపంగు మట్టయ్య భార్య శాంతమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈ మేరకు మట్టయ్య కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. బాధిత కుటుంబానికి అవసరమైన 100కేజీల బియ్యం, నూనె, సరుకులు అందజేశారు.


## ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

చింతలపాలెం, జూన్ 20: మండలంలోని తమ్మవరం ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సత్యనారాయణ ఆదర్శంగా నిలిచాడు. తాను ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పాఠశాలలో తన కుమార్తె కీర్తనకు శుక్రవారం అడ్మిషన్ తీసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనను ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు అజ్మీరా బాలు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని కల్పించేందుకే తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు ఉపాధ్యాయుడు తెలిపారు.

## రైతులకు ‘రైతు భరోసా’

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 20: రైతు భరోసా పథకంలో భాగంగా వానాకాలం వ్యవసాయ పెట్టుబడి సాయంగా హుజూర్‌నగర్ డివిజన్‌లోని 7 మండలాల్లో 76,703 మంది రైతులకు మొత్తం రూ.76,14,25,812 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఏడీఏ రవి ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్ 10,518, మఠంపలి 11,125, మేళ్లచెరువు 9,628, నేరెడుచర్ల 10,958, పాలకవీడు 8,580, చింతలపాలెం 8,492, గరిడేపల్లి 17,402 మంది రైతులకు నగదు అందినట్లు తెలిపారు.

# ఘనంగా ఎస్‌బీఐ యూనియన్ డే వేడుకలు


అర్వపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న బ్యాంకు సిబ్బంది

అర్వపల్లి, జూన్ 20: ఎస్‌బీఐ యూనియన్ దినోత్సవాన్ని స్థానిక బ్యాంకు ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం ఎస్‌బీఐ బ్రాంచ్ క్యాష్ ఇన్‌చార్జి వెంకన్న, క్యాషియర్ పృథ్వీ, సిబ్బంది గణేష్ రాజు, సుధీర్, మధు, సోమేశ్, అంగన్‌వాడీ టీచర్ నవనీత పాల్గొన్నారు.

## సేవలు చిరస్మరణీయం..

కోదాడ, జూన్ 20: ఎస్‌బీఐ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తారక్‌నాథ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు బ్యాంకు ఉద్యోగులు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌బీఐ ఉద్యోగుల యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తారక్ నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనాథ ఆశ్రమంలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తారక్‌నాథ్ రాజీలేని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, వెంకటరత్నం, చిట్టిబాబు, షరీఫ్, సూర్యదేవదాసు, శైలజ, సౌజన్య, సాయి, శ్రీ నందనరెడ్డి, పవన్ శర్మ, ఉమామహేష్, రాము పాల్గొన్నారు.